ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మల్లాపూర్: మల్లాపూర్ బాబానగర్ కాలనీ బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాబానగర్ కాలనీలో డ్రైనేజీ, వరద నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలనీవాసులు మల్లమ్మ, ప్రశాంత్, వెంకటేష్, హనుమంతు, జగన్, శ్యామ్, స్వామి తదితరులున్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ లక్ష్మమ్మ ఎన్‌క్లేవ్ ఏఆర్‌కే హోమ్స్ ఎదురుగా రూ.50 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. సురేందర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, లడ్డు, స్వామి, కాలనీవాసులు వంశీ, వెంకటస్వామి, గురువారెడ్డి, మురళి, సందీప్‌రెడ్డి, కరుణశ్రీ, అనురాధదేవి, సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

మటన్ షాపుల్లో తనిఖీలు

మాంసం నిల్వ ఉంచిన దుకాణాలు, హోటళ్లకు జరిమానా

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు బుధవారం పలు హోటళ్లు, రెస్టారెంట్స్, మాంసం విక్రయ దుకాణాలపై సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బోడుప్పల్ కమాన్ వద్ద ఓ మాంసం దుకాణంలో తనిఖీలు నిర్వహించగా.. దుకాణంలో నిల్వ చేసిన మాంసాన్ని అధికారులు గుర్తించారు. ఆ మాంసాన్ని పరిశీలించగా.. పాడైపోయిందని గుర్తించి అధికారులు దుకాణ యజమానికి జరిమానా విధించినట్లు మున్సిపల్ ఎన్విరాల్‌మెంట్ అధికారి మురళి తెలిపారు. నగర పాలకసంస్థ పరిధిలోని వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ కవర్లు, నిల్వ చేసిన మాంసాహార దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోజూ క్రమం తప్పకుండా తనిఖీలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. వార్డు అధికారి వైష్ణవి సిబ్బంది తదితరులున్నారు.

కబ్జాదారుల నుంచి బాధితులను రక్షించాలి

నకిలీ జీపీఏతో కబ్జా చేస్తున్నారని ఆరోపణ

మల్లాపూర్: నకిలీ జీపీఏలు తయారు చేసి భూములను కబ్జా చేస్తున్న వారి నుంచి ప్రజల ప్లాట్లను కాపాడాలని మేడ్చల్ జిల్లా బీజేపీ పార్టీ కౌన్సిల్ సభ్యులు సంగిశెట్టి రవీంద్ర సాగర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మల్లాపూర్ గోకుల్‌నగర్‌లో బాధితులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రవీంద్రసాగర్ మాట్లాడుతూ.. 1968లో గోకుల్‌నగర్‌లో 34 ఎకరాల్లో 408 ప్లాట్లతో లే అవుట్ చేశారని, చాలామంది ప్రజలు ప్లాట్లను కొనుగోలు చేశారన్నారు. దాదాపు 30 ప్లాట్లు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో కొంతమంది కబ్జాదారులు ప్లాట్లపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి, దొంగ సంతకాలు పెట్టి అక్రమంగా విక్రయిస్తున్నారన్నారు. ఈ కబ్జాలకు స్థానికంగా ఉండే మున్సిపల్ అధికారులు, నాచారం పోలీసులకు అబద్ధాలు చెప్పి ఉపయోగించుకోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. మున్సిపల్ అధికారులు, పోలీసులు తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా న్యాయబద్ధంగా ప్లాట్లను కొనుగోలు చేసిన ఓనర్లకు వాటిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఆవుల చందు, వేముల శ్రీనివాస్, సంగిశెట్టి బిచ్చన్న తదితరులున్నారు.

కేబుళ్ల తొలగింపుతో నిలిచిన సేవలు !

- చాలా చోట్ల ఇంటర్నెట్ సేవలకు ఆటంకం
- ఆర్టీఏ సేవలకు సైతం అంతరాయం



మూతబడిన ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయం గేటు



ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో కేబుల్ తీగలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

ఉప్పల్: సర్కిల్ బోడుప్పల్, ఫిర్జాదిగూడ, కాప్రా సర్కిల్ దాదాపుగా అన్ని సర్కిళ్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు ఇబ్బడి ముబ్బడిగా కట్టిపడేసి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. నగరంలో జరిగిన వరుస సంఘటనల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా స్పందించి కేబుల్ వైర్లను కట్ చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో హబ్సిగూడ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కేబుల్ వైర్ల తొలగింపు ప్రక్రియ మరింత వేగం పెంచారు. ప్రధాన రహదారుల్లో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న, 15 ఫీట్ల కిందకు జారీ ఉన్న కేబుళ్లను పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తొలగించిన కేబుళ్లను వెంటనే ఎత్తివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

నిలిచిపోయిన ఆర్టీఏ సేవలు..

రోడ్డుపై వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించడంతో ఉప్పల్ ప్రాంతీయ రవాణాశాఖలో అన్ని సేవలు నిలిచిపోయాయి. ఇంటర్నెట్ రాకపోవడంతో కార్యాలయం అధికారులు మూసివేశారు. ఇది వరకే స్లాట్‌బుక్ చేసుకున్న వారు ఊసూరుమంటూ.. వెనుదిరగడం కనిపించింది. స్లాట్ బుక్ చేసిన వారికి తిరిగి మరో అవకాశం ఇస్తారా..! లేక తిరిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందేనా.. ! అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన కృష్ణారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కు, ఎల్ఓసీని బుధవారం లబ్ధిదారుడికి ఆయన అందజేశారు. కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, సూర్యకిరణ్ తదితరులున్నారు.

గౌతంనగర్: డివిజన్‌కు చెందిన సముద్రాల లతకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.23 వేల చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అందజేశారు. కాంగ్రెస్ బీ–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, ఎండీ.ఫరీద్, ముత్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అరగంటలో 14 మంది ఉద్యోగుల తొలగింపు !

ఉప్పల్: ఉప్పల్ డీఎస్ఎల్ మాల్ ఐటీ టవర్, ఐటీ పార్కులోని 'ఫ్రూజెస్ ఐటీ సర్వీసెస్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ ఐటీ కంపెనీలో పనిచేసే 14 మంది ఉద్యోగులను ఒక్కొక్కరిగా అరగంటలో తొలగించడంతో పాటు వారిపై చర్యలు తీసుకోమని ఉప్పల్ పోలీస్‌స్టేషన్ సదరు సంస్థ హెడ్ ఫిర్యాదు చేశారు. దీంతో తొలగించిన ఉద్యోగులు బుధవారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆందోళన చేశారు. తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.. కనీసం నోటీసులు ఇవ్వకుండా ఉన్న ఉద్యోగం నుంచి తొలగిస్తే తాము ఎక్కడికి పోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా మూడేళ్ల నుంచి ఇక్కడ పని చేస్తున్నామని, తీసేయాలనుకుంటే ముందస్తు నోటీసులు జారీ చేసి 3 నెలల జీతం ఇచ్చి తొలగించాలని లేదంటే ఆందోళన చేస్తామని బాధితులు హెచ్చరించారు. ఎన్నడూ.. సమయానికి జీతం ఇవ్వలేదని, 7 నెలలుగా పీఎఫ్ ఇవ్వనందుకు ఈ విషయాన్ని కంపెని సీఈవో దృష్టికి తీసుకెళ్లినందుకే ఉద్యోగాల నుంచి తొలగించడం సరికాదన్నారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శిథిలావస్థలోని నిర్మాణాల కూల్చివేత



డైట్ కాలేజీ ప్రహరీని కూల్చివేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

మౌలాలి: శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా ఉన్న 3 పురాతన ఇళ్లతో పాటు డైట్ కాలేజీ ప్రహరీని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు బుధవారం కూలివేశారు. గత కొద్ది రోజులుగా ఎడతెరపిలేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పురాతనమైన ఇళ్లు ప్రమాదకంగా మారాయని, మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా అలాంటి ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి సదరు ఇళ్లను నేలమట్టం చేశామన్నారు. డైట్ కాలేజీ ప్రహరీ నిర్మించి 65 ఏళ్లైందని, శిథిలావస్థకు చేరడంతో కాలేజీ ప్రిన్సిపాల్ రవికాంత్‌రావుకు నోటీసులు అందించి, ఆయన అనుమతితో ప్రహరీని కూల్చివేశామన్నారు. శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన పురాతన ఇళ్ల విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు చేపడతామని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు సంగీత, నాగరాజ్, మహ్మద్, ఆనంద్‌లతోపాటు డైట్ కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి



కార్పొరేటర్ శాంతికి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

అల్వాల్: డివిజన్ పరిధిలోని రామచంద్రపురం కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాలనీవాసులు కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో మురుగునీటి పైపులైన్, ఫాగింగ్, శ్మశానవాటిక అభివృద్ధి, తదితర సమస్యలు పరిష్కరించాలని, పోలీస్‌శాఖ ద్వారా పెట్రోలింగ్ నిర్వహించేలా చూడాలని కోరారు. కాలనీవాసులు నారాయణ, బాలకృష్ణన్, పాల్, శ్రీను, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు పనులు షురూ !



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

మల్లాపూర్: నాచారం పటేల్‌కుంట చెరువులోని గుర్రపుడెక్క ఎఫ్‌టీసీ యంత్రంతో గుర్రపు డెక్కను తొలగించే పనులను బుధవారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువులోని గుర్రపుడెక్క రాకుండా తగిన చర్యలు తీసుకుని దోమలు పెరగకుండా చుస్తామన్నారు. త్వరలోనే పటేల్‌కుంట చెరువు, హెచ్‌ఎంటీనగర్, చెరువులను హైడ్రా ద్వారా సుందరీకరించినట్లు తెలిపారు. సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి, ఏఈ రమేష్, సూపర్‌వైజర్ నరసింహ, బీఆర్ఎస్ నేతలు కట్ట బుచ్చన్నగౌడ్, రాంచందర్, యూసుఫ్, శివ, రాజుగౌడ్, బిక్షపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి, మురుగు సమస్యలపై సమీక్ష



జలమండలి జీఎం సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ గీత

ఉప్పల్: భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత కోరారు. ఈ మేరకు బుధవారం జలమండలి జీఎం సంతోష్‌కుమార్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. చిలుకానగర్‌లో సమస్యాత్మకమైన ప్రాంతాల్లో సీల్ట్ గ్రాబర్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బస్తీల్లో మంజూరైన సివరేజ్ , వాటర్‌పైపులైన్ పనులు ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని, మల్లికార్జుననగర్ బీరప్పగడ్డ, ఇమామ్ గల్లీ, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్రనగర్ కాలనీలో నూతన ప్రతిపాదనలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అవసరమైన చోట సూపర్ సక్కర్‌ను వినియోగించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, మారుతీనగర్ కాలనీలో 16 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



వెంకట్‌రెడ్డినగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ: వర్షాల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సూచించారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, మధుసూదన్‌రెడ్డినగర్ కాలనీల్లో పర్యటించారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసి వరద నీరు సజావుగా వెళ్లేలా చూడాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాల్లో నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాన్సూన్ టీమ్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి అత్యవసర సమయంలో సేవలందించాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

ప్రజా సమస్యలపై అధికారుల పర్యటన



మచ్చబొల్లారంలో పర్యటిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ శక్తిగణేష్‌నగర్, సాయినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ ఎస్ఈ చెన్నారెడ్డి, పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మచ్చబొల్లారం వార్డు కార్యాలయం వద్ద హైమాక్స్ లైట్ల ఏర్పాటు, సాయినగర్ కాలనీలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి, మెయిన్ రోడ్డు అభివృద్ధి తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసిస్టెంట్ ఇంజినీర్ రవళీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్రోజ్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు డోలి రమేష్, శక్తిగణేష్‌నగర్ కాలనీవాసులు సంతోష్‌రెడ్డి, శ్రీధర్‌రావు, నర్సింహరెడ్డి, వంశీకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలను పంపిణీ చేస్తున్న కమిషనర్ శైలజ



తిరుమలనగర్ స్కూల్‌లో మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్

బోడుప్పల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. 100 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా బుధవారం 14వ డివిజన్‌లో నిర్వహించిన వనమహోత్సవంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. వాటిలో పూలు, పండ్ల మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, వార్డు ఆఫీసర్ వినయ్‌కుమార్, కాలనీ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా ఉండాలి..

కుషాయిగూడ: ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. బుధవారం తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌తరాల కోసం మొక్కలు నాటడం తప్పనిసరి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, చైర్మన్ సంతోష, హార్టికల్చర్ సిబ్బంది అశోక్‌గౌడ్, సర్వోత్తంరెడ్డి, మల్లేష్‌గౌడ్, అమరేందర్ బాబు, మురళీకృష్ణ, శేఖర్, శేషుబాబు, నరేష్, శేఖర్‌గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

మల్కాజిగిరి: సెప్టెంబర్ 1న ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పీఆర్‌టీయూటీఎస్ మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మల్కాజిగిరి మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలు చేయాలన్నారు. ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్, మహ్మద్ మూసా, శ్రీధర్, చెన్నారెడ్డి, లక్ష్మణ్‌రావు, నౌషీర్, స్రవంతి, శ్రీలత, వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన చిత్రపటం, విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. సాంకేతిక రంగానికి బీజం వేసి, యువతకు 18 ఏళ్లకే ఓటుహక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



హెచ్‌బీకాలనీలో..



మల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆధ్వర్యంలో..

వంశరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

కృష్ణాష్టమి వేడుకల్లో మృతులకు నివాళి



రామంతాపూర్ : కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గత ఆదివారం జరిగిన దుర్ఘటనలో విద్యుదాఘాతానికి గురై ఐదుగురు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రామంతాపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక కేసీఆర్‌నగర్ నుంచి ఘటన వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సంఘం ప్రతినిధులు రాసాని బాలస్వామి, జీవ తిరుపతయ్య, కృష్ణయ్య, పాయసం గోపాల్, వెంకటయ్యతో పాటు యాదవ సంక్షేమ సంఘం మాజీ చైర్మన్ సర్వబాబు యాదవ్‌లు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

రామంతాపూర్ : శ్రీకృష్ణ రథయాత్రలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన రామంతాపూర్ శారదానగర్ కాలనీకి చెందిన కాటేపల్లి శ్రీకాంత్‌రెడ్డి అంత్యక్రియలు బుధవారం కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల అశ్రునయనాల మధ్య నిర్వహించారు. అంతిమయాత్రలో కాలనీవాసులు, బంధువులు, స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి 9 ఏళ్ల కుమారుడు అంత్యక్రియల క్రతువుల్లో పాల్గొనడం అందరినీ కంటతడి పెట్టించింది. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంది ఆగిరెడ్డి వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిన నేతలు

కుషాయిగూడ: షాపూర్‌నగర్‌లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ నేతలు బుధవారం తరలివెళ్లారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు దామోదర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, జిల్లా కార్యవర్గసభ్యుడు సత్యప్రసాద్, రాంనారాయణ, ఎండీ బషీర్, లక్ష్మీనారాయణ, నర్సింహ్మ, కృపాకర్, స్వామిదాస్, నర్సింగరావు, సుధాకర్, జోషి, శోభ, ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు.